# మధ్యేమార్గం

శ్రీవిరించి

ఆదివారం తొమ్మిది గంటల సమయంలో అకస్మాత్తుగా స్ఫురణకు వచ్చింది దమయంతికి, తమ ఇల్లు – ముఖ్యంగా అతిథులను కూర్చోబెట్టే హాలు ఏ మాత్రం ఉపయోగానికి అర్హంగా లేదని. ఇంకా రెండు గంటలే సమయ విరామం వుంది. ఇల్లు సర్దుకున్నా, వంటకు కావలసిన పనులు చూసుకున్నా. దమయంతికి నీరసపు తెరలు శరీరమంతా కప్పుతున్నట్టు అనిపించింది. ముందు వేడిగా ఓ కప్పు కాఫీ తాగితే కాని మనసు, శరీరం కలసికట్టుగా పనిచేయవనిపించింది. అందుకని తక్షణం ఆ పనిలో ఇరుక్కుపోయింది.

అశోక్ ఇంకా నిద్ర లేవలేదు. అతనికి ఆదివారం అని పట్టింపు లేదు. ఏరోజు అయినా పది గంటలు కాకుండా నిద్ర లేవడం అనేది అతనికి అతి చిరాకయిన పని. రాత్రి పన్నెండు గంటలవరకు ఏదో పుస్తకం చదువుతూనో, టి.వి. చూస్తూనో, కంప్యూటర్ గేమ్స్ ఆడుకుంటూనో కాలక్షేపం చేస్తాడు. దమయంతి అయిదు గంటలు కాకుండానే నిద్ర లేచి, తన పనులన్నీ పూర్తి చేసుకుని, భోజనం తయారుచేసి, అతనికి కావలసినవన్నీ డైనింగ్ టేబుల్ మీద తీరుగా సర్దిపెట్టి తలుపు వేసుకోవడానికి మాత్రం అతన్ని లేవుతుంది తొమ్మిదిన్నరకు.

అప్పటికే అతను చిరాగ్గా అప్పుడప్పుడూ 'నీవు డోర్ లాక్ వేసుకుని వెళ్ళిపోవచ్చుగదా! బంగారం లాంటి నా నిద్ర ఎందుకు పాడు చేస్తావు?' అని సణుగుతూ వుంటాడు. అయినా అతన్ని నిద్ర లేపి స్వయంగా 'నేను ఆఫీసుకు వెడుతున్నాను. మీరు ఏదైనా పనిమీద బయటకు వెళ్ళినా, సాయంత్రం ఆరు గంటలు కాకుండానే ఇంటికి వచ్చేయండి–' అని చెబితే తప్ప దమయంతికి తృప్తి వుండదు.

దమయంతి ఈ రోజే సువర్చలను భోజనానికి పిలిచింది. వాళ్ళిద్దరూ ఒకే ఆఫీసులో ఎగ్జిక్యూటివ్స్. దమయంతి అక్కౌంట్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన మనిషి అయితే, సువర్చల జనరల్ మేనేజ్‌మెంట్ మనిషి. ఇద్దరూ ఒకే ఇన్‌స్టిట్యూట్‌లో ఎం.బి.ఏ. చేశారు. ఉద్యోగం కూడా ఒకే కంపెనీలో దొరికినప్పుడు వాళ్ళ స్నేహం మరింత బలపడింది.

ఇద్దరూ మధ్యాహ్నం పూట కలిసి భోజనం చేస్తారు. ఒక్కోరోజు దమయంతి ఛాంబర్స్‌లోనే అయితే మరో రోజు సువర్చల ఛేంబర్స్‌లో. ఇద్దరికీ విసుగ్గా వున్నప్పుడు దగ్గర్లోనే వున్న రెస్టారెంట్‌కు వెళ్ళి తీరుబడిగా నడక సాగించే కృషి కూడా చేస్తారు.

సువర్చల తరచుగా – అంటే రెండు నెలలకు ఒక్క మారన్నా – దమయంతిని తమ ఇంటికి ఆహ్వానిస్తూ వుంటుంది, భర్తను తీసుకుని భోజనానికి రమ్మని. తన భర్తకు అలా భోజనాలకు రికామీగా వెళ్ళేంత తీరుబాటు లేదని దమయంతి

ప్రతిమారూ ఏదో ఒక 'ఎక్స్‌క్యూజ్' చెప్పి తప్పించుకుని, తాను ఒక్కతే వెళ్ళివస్తూ వుండేది. అలా అయిదారుమార్లు అయిన తర్వాత, దమయంతికి అనిపించింది – తాను ఒక్కమారన్నా సువర్చలను, ఆమె భర్తను భోజనానికి ఆహ్వానించకపోతే బావుండదని. అనగా అనగా ఈ రోజున ముహూర్తం కుదిరింది. అయితే ఏం లాభం? సువర్చల భర్త అర్జెంట్‌గా ఆ క్రితం రోజే మరో పట్టణానికి వెళ్ళవలసి వచ్చింది ఆఫీసు పనిమీద. "నీ గాలే నాకూ సోకినట్లయింది. నేను ఒక్కదాన్నే పదకొండు గంటలకు వస్తాను. చాలా? మూడు గంటల వరకు కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ కూర్చుందాం. మీ ఆయన్ను మటుకు ఇంటికే కట్టి పడేయ్యి. ఏదో నెపం వెదక్కు– దాచివేయడానికి" అంది సువర్చల.

అబద్ధాలు ఆనందంగా వుండడం అంటే ఇదే అనిపించింది దమయంతికి. తానేమీ కావాలని 'అశోక్'ను ఇతరులకు పరిచయం చేయకుండా దాచి వుంచలేదు. అతని 'బద్ధకం' వల్ల ఎప్పుడూ మెలకువగా వుంటాడో, ఎప్పుడు ఏ పని మీద ఎక్కడకు వెళ్ళిపోతాడో తనకే తెలియదు. ముందుగా అనుకోవడం, ఆ అనుకున్న ప్రకారం ఆచరించడం అనే పనులు అశోక్ మనస్థితికి చాలా దూరమయిన విషయాలు.

దమయంతి కాఫీ తయారు చేయడం అయిపోయింది. రెండు కప్పులు ట్రేలో పెట్టుకువెళ్ళింది



## సవతి పోరు


అక్షయ్‌కుమార్ మాజీ ప్రియురాలు రవీనాటాండన్, ప్రస్తుత ప్రేయసి శిల్పాశెట్టి కలిసి గోవిందా హీరోగా చేసే 'పరదేశిబాబు' లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమా ఫంక్షన్ ముఖ్య అతిథిగా వచ్చిన దిలీప్‌కుమార్ మాత్రం తనని పట్టించుకోకుండా ఓ ఇరవై నిమిషాల పాటు రవీనానే పొగడాడని శిల్పా మొహం ముడుచుకుంది.



బెడ్‌రూం లోకి. అశోక్ శరీరమంతా ఇంకా దుప్పటి ముసుగులోనే వుంది. ట్రే బల్ల మీద వుంచి, దమయంతి సుకుమారంగా అతన్ని తట్టిలేపే ప్రయత్నం చేసింది. అతను మేలుకునే వున్నాడు!

'ఇవాళ ఆదివారమేగా! ఇలా మరో గంట పడుకుని ఏకంగా పదకొండు గంటలకు లేస్తాను. భోజనం చేసేయవచ్చు' అన్నాడు అతను రహస్యం చెబుతున్నట్టుగా.

'మరచిపోయారేమిటి? నిన్న చెప్పాను, సువర్చల ఈవేళ భోజనానికి వస్తుంది. కాస్త ముందుగది,



## మమతా కులకర్ణికి అరెస్ట్ వారెంటు

ముంబాయి లోని మెట్రోపాలిటన్ కోర్టు మమతా కులకర్ణితో పాటు మరో ఆరుగురు హీరోయిన్ల మీద అరెస్ట్ వారెంటు జారీ చేసిందట. ఆ ఆరుగురు ఎవరంటే టాబూ, జుహీచావ్లా, కరిష్మాకపూర్, రవీనాటాండన్, పూజాభట్, మాధురీ దీక్షిత్. ఇంతకీ వీళ్లు చేసిన నేరం ఏమిటంటే వీళ్లు సినిమాలో సెక్సీగా నటించి కుర్రకారుని రెచ్చగొడుతున్నారనట.

హాలు అయినా 'నీట్'గా వుంచే ప్రయత్నంలో నాకు సహాయపడరూ? వంట పనితో నాకు చాలా అలసట అయిపోయింది గదా!' అంది దమయంతి అతనితో మురిపెంగా.

"నేను పదకొండు గంటలకు తయారై కూర్చుంటే చాలుగదా! గదులు ఎంత సర్దినా నీట్‌గా వుండవు. సర్దినకొద్దీ మరింత 'షాబీ'గా తయారవుతాయి అంటావు గదూ?' అన్నాడు అశోక్ ఇంకా మంచం మీద నుంచి కదిలే ప్రయత్నం చేయకుండానే.

దమయంతికి తెలుసు అతన్ని ఏ 'పరాశక్తీ' కదిలించలేదని. తను మాత్రం ఎంత? 'సరే! కాఫీ అయినా త్రాగి పడుకోండి' అంటూ అతనికి కప్ అందించింది.

'అబ్బ ఇవ్వడేం వద్దులే. ఫ్లాస్క్‌లో పోసి వుంచు. పది గంటలు అయిన తర్వాత తీసుకుంటాను'.

'కాఫీ తాగడానికి కూడ బద్ధకమే ఈ పండితుడికి!' అనుకుంది దమయంతి. పది గంటలకు మళ్ళీ ఇస్తాలెండి. ఇప్పడీ కాఫీ కప్ ఖాళీచేసి పడుకుందురూ?' అంది. అశోక్ ఆమెను 'ఒబ్లయిజ్' చేశాడు. దమయంతి ఖాళీ కప్పులు తీసుకుని బయటకు నడిచింది.

సువర్చల ఆఫీసు పనిలోనేకాదు, ఇంటి వ్యవహారాలలో కూడా అతి చురుకైన మనిషి. వాళ్ళ ఇంటినీ, ఆ గదులనూ చూడవలసిందే గాని వర్ణించటానికి 'ఆది శేషువు'కు కూడా అలవికాదని దమయంతి నిశ్చితాభిప్రాయం. అన్నీ కచ్చితమైన ఆలోచనలు వున్నాయి సువర్చలకు. వాటిని అమలు చేయడంలో భర్త సహకారం కూడా వుంది.

'మనకు ఎన్ని మంచి ఆలోచనలు వుంటే మటుకు ఏం ప్రయోజనం? మనతో కలసి పనిచేసేవాళ్ళు కూడా వాటిని మన్నించాలి గదా!' అంటుంది సువర్చల. అది ఎట్లా భాగమో, ఏం చేస్తే ఈ సమీకరణం చక్కగా అమరి అంతా సమరసంగా కూడుతుందో అర్థం కావడం లేదు అక్కౌంట్స్ ఎగ్జిక్యూటివ్ దమయంతికి ఇంకా.

పదకొండు గంటలకు ఇంటిముందు ఠంచనుగా ఆటో ఆగింది. దమయంతి వాకిట్లోకి వెళ్ళింది. సువర్చల ఆటోడ్రైవర్‌కు డబ్బిచ్చి 'డిస్పోజ్ ఆఫ్' చేసి అప్పుడు 'హాయ్!' అంది.

'ఏం స్కూటర్ మొరాయించిందా?' అనడిగింది దమయంతి.

'ఉహు. నేనే మొరాయించాను. ఆదివారం అయినా దానికి సెలవు ఇవ్వకపోవడం అన్యాయం గదూ! 'ఫరే ఛేంజ్!' ఇవాళ ఆటోలో వద్దాం అనుకున్నాను' అని బదులు చెప్పింది సువర్చల.

బంగారం రంగు చీరకట్టుకుంది ఆమె. చీరె రంగుకు ఒక వన్నె ఇంకా ఎక్కువ కాంతిగా వున్న బ్లౌజ్ వేసుకుంది. సువర్చలను చూచినప్పుడల్లా దమయంతి మనసుకు ఎంతో ఆహ్లాదం అనిపిస్తుంది. మాంచి 'ఈస్థటిక్ సెన్స్' వున్న మనిషి. తనతోపాటు సుందరం, శుభం అయిన వాతావరణాన్ని కూడా పట్టుకువెడుతూ వుంటుంది ఎక్కడకు వెళ్ళినా.

దమయంతి గులాబీ రంగు చీర కట్టుకుంది. సువర్చల ముందు తాను 'డార్క్ గర్ల్' అయిపోయినట్టు అనిపించింది ఆమెకు. ఇద్దరూ ఓ పది నిమిషాల పాటు నిన్నంతా ఇంటి దగ్గర ఏమేం పనులు చేసుకున్నదీ మాట్లాడుకున్నారు. తర్వాత ఇవేళ న్యూస్‌పేపర్లో వచ్చిన 'మిడ్ పేజీ ఆర్టికల్స్'గురించి, 'మేగజైన్' సెక్షన్లో వచ్చిన కొత్త విషయాలను గురించి అభిప్రాయాలు 'ఎక్స్ఛేంజ్' చేసుకున్నారు. ఓ అరగంట గడిచిపోయింది. దమయంతి 'ఎపిటైజర్' తయారు చేస్తానంటూ వెళ్ళింది. ఆమె మూడు గ్లాసులతో ద్రాక్షరసం తీసుకురావటానికి అయిదు నిమిషాల ముందే అశోక్ వచ్చి ఆమెను పలుకరించాడు.

"దమయంతి మిమ్మల్ని గురించి చాలా చెప్పింది. ఇప్పుడు కలుసుకోవడం ఆనందంగా వుంది నాకు. నేను అశోక్‌ను. దమయంతి మీకు నన్ను గురించి ఏమయినా చెప్పిందో లేదో, చెప్పినా ఏం చెప్పిందో నాకు సుతారమూ తెలియదు" అందామని ప్రయత్నం చేశాడు అశోక్. ఈ మాటలు ఏకబిగిన చెప్పడం అతని వల్ల కాలేదు. అందుకని మూడు భాగాలుగా చెప్పాడు.

సువర్చల సాదరపూర్వకంగా నమస్కారం చేసి 'నా మాట నమ్మండి, దమయంతి మిమ్మల్ని గురించి ఏమీ చెప్పలేదు. మేం విపరీతంగా ఎక్కువ సేపు మాట్లాడుకునే మాట నిజమేగాని ఎప్పుడూ మాకు ఆఫీసు విషయాలు, ప్రపంచంలో సంగతులు మటుకే వస్తాయి ప్రస్తావనకు. పర్సనల్ విషయాలు, వివరాలు, స్థితిగతులు చర్చించుకోం!" అంది.

"చాలా ఆరోగ్యకరమైన విషయం" అన్నాడు అశోక్. ఇంతలో దమయంతి రానే వచ్చింది.

ద్రాక్షరసం చప్పరిస్తూ సువర్చల గమనించనారంభించింది. అతను గడ్డం చేసుకోలేదు. ముఖం మాత్రం శుభ్రంగా కడుక్కుని 'ఫ్రెష్'గా తయారవ్వడానికి ప్రయత్నం చేశాడు. అతి సాదా కాటన్ షర్ట్ వేసుకున్నాడు. నిగనిగలాడుతున్న 'పోలియస్టర్ పాంట్' వేసుకున్నాడు. కళ్ళు ఎంతో లోతుగా, ఈ మనిషి ఎప్పుడూ ఆలోచనల్లోనే మునిగి వుంటాడా అన్నంత తీవ్రంగా వున్నాయి. ముఖంలో ఒక రకమైన మార్దవం గోచరిస్తోంది. మాటలు తూచి తూచి ఉపయోగిస్తాడు. తీరుబడిగా కాలం గడిపివేయడానికి అలవాటుపడ్డ మనిషిగా అతి దిలాసాగా, నిదానంగా వుంటుంది అతని వాలకం. దేన్ని గురించయినా ఆదుర్దా పడడం గానీ, ఆందోళన చెందడం గానీ అతని తత్వానికే వ్యతిరేకం. అన్న విషయం సువర్చలకు ఇట్టే అర్థమైంది వాళ్ళు కూర్చున్న అరగంటలో.

"మీరేం చేస్తుంటారు?" అనడిగింది సువర్చల.

అతను ఆమె వంక చూసి మౌనంగా వుండిపోయాడు. బదులు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాడా? లేక తన ప్రశ్నను ఇగ్నోర్' చేస్తున్నాడా? అర్థం కాలేదు ఆమెకు. దమయంతి ఎప్పుడో చెప్పింది.



అతను నైట్ కాలేజీలో 'లా' చేస్తున్నాడని.
"ప్రత్యేకంగా ఏమీ చేయను–" అన్నాడు. కొంత సేపయిన తర్వాత 'నేను సిగరెట్లు తాగను' అని ప్రత్యేకమైన స్టేట్‌మెంట్ ఇస్తున్నట్టుగా' 'కల్చరల్ క్లబ్బుల్లో, కాలేజీలలో ఉపన్యాసాలు ఇస్తూ వుంటాను' అదీ అతి అరుదుగానే..' అన్నాడు అశోక్.

సువర్చలకు అతను ఏ విషయాల మీద ఉపన్యాసాలు ఇస్తూ వుంటాడో తెలుసుకోవాలనిపించింది. ముఖ్యంగా ఎగ్జిక్యూటివ్‌లకు "స్ట్రెయిన్, స్ట్రెస్" లేకుండా ఏవన్నా సూచనలు ఇవ్వగలిగితే తమ కంపెనీ ఆధ్వర్యంలో ఒకటి, రెండు మార్లు ఇతన్ని 'ఎంగేజ్' చేయడానికి వీలవుతుందని స్ఫురించింది ఆమెకు చప్పన. సరే! ఈ విషయం తరువాత తీరుబడిగా దమయంతిని అడిగి తెలుసుకోవచ్చు.

తీరా భోజన సమయానికి అశోక్ "నాకు అకస్మాత్తుగా ఒక విషయం గుర్తుకొచ్చింది. దీన్ని గురించి కంప్యూటర్‌కు చెప్పివేయాలి. లేకపోతే మరచిపోతాను. నన్ను ఎక్స్‌క్యూజ్ చేయండి.." అంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు.

దమయంతి సముదాయింపుగా నవ్వింది. 'ఆయన పద్ధతే అంత! ఏ భవభూతి వాక్యమో గుర్తు వస్తుంది. దానికి కొత్త అర్థం మనసుకు తడుతుంది. దాన్ని వెంటనే రికార్డ్ చేసుకుని ఆ మహదానందంలో ఒళ్ళుమరచి నిద్రపోతారు. సాయంత్రం నాలుగు గంటలకు టీ సమయానికి నేను లేపితేనే స్పృహ వస్తుంది. లేపకపోతే ఏమవుతుందో నేను ఇంతవరకూ 'ఎక్స్‌పెరిమెంట్' చేసిచూడలేదు' అంది.

సువర్చలకు ఇటువంటి సన్నివేశాలు బహు అరుదు. 'అసలు అలవాటే లేవు, అర్థం కావు' అనుకున్నా ఆశ్చర్యం లేదు.

'మీ పరిచయం కాలేజీలోనే అయిందా? చదువుకుంటూ వున్నప్పుడే ఒకరినొకరు కలుసుకోవడం జరిగిందా?' అనడిగింది దమయంతిని.

"అశోక్ నాకు మేనమామ కొడుకు. చిన్నప్పటి నుంచి – అంటే నేను పుట్టినప్పటి నుంచి మా పెళ్ళి స్థిరపడిపోయే వుండింది. మా నాన్నగారికి ఇష్టం లేకపోయినా మా అమ్మ పట్టుదల. నాకు ఏమీ అభ్యంతరం కనిపించలేదు' అంది దమయంతి.

"నాన్నగారికి ఎందుకు అభ్యంతరం?'

"బావ సోమరితనం అంటే నాన్నగారికి చిన్నప్పటి నుంచీ చిరాకే. జీవితంలో ఎలాంటి బాధ్యతలు, బరువులు ఎత్తుకోవడానికి అతను పనికి రాడు. తరువాత నీ ఇష్టం" అని నాకు ఊహ తెలిసినప్పటి నుంచీ హెచ్చరిస్తూనే వున్నారు నన్ను'.

'అదీ సంగతి!' అంది సువర్చల.

ముందు హాలు, దానిలో వస్తువులు తీర్చిదిద్దినట్టు అనిపించకపోయినా, ఆ 'వస్తు సాకల్యం' లోనూ ఏదో తీరు తెన్నులు, పద్ధతి వున్నదనిపించింది సువర్చలకు. బట్టలన్నీ ఒకమూల, పుస్తకాలన్నీ మరో మూల, వార్తాపత్రికల పర్వతం ఇంకో మూల.. ఇలా టీపాయ్‌లు, మోడాలు బరువులతో తులతూగుతున్నాయి.

వాళ్ళిద్దరి భోజనం దాదాపు ముగింపు దశలో అశోక్ వచ్చి కూర్చున్నాడు. దమయంతి అతనికీ వడ్డించడం ప్రారంభించింది. 'నాకు రుచులు తెలియవు' అన్నాడు, సువర్చల దమయంతి వంట కాలను మెచ్చుకుంటున్నప్పుడు. "అన్నీ చక్కగా చేసి పెట్టే వాళ్ళుంటే రుచుల గురించి పట్టించుకోవలసిన అవసరం మటుకు ఏముంటుంది?" అంది సువర్చల.

"భోజనం రుచికరంగా వుండాలా? పుష్టికరంగా వుండాలా? అన్న విషయం గురించి నేను చాలా రోజులు ఆలోచించాను. ఆ విషయం మీద ఓ పుస్తకం కూడా వ్రాద్దామనుకుంటున్నాను... తీరుబడి అయినప్పుడు.."

"తప్పకుండా వ్రాయండి. మాబోటి మందభాగ్యులకు ఉపకరిస్తుంది. రుచులు చంపుకోలేక, పుష్టికరమైన ఆహారం ఏమిటో తెలీక..మేం ఈ దేశంలో లక్షలాది ప్రజలం...ఎంతో అస్తవ్యస్తమైన స్థితిలో వున్నాం! నా మాట నమ్మండి!" అంది సువర్చల.

దమయంతికి అశోక్ మాట్లాడుతున్న విషయం కొత్త. అతను ఎన్నో పనులు చేస్తున్నట్టు చెప్పడం విన్నది గాని.. పుస్తకాలు వ్రాయడం గురించి ప్రస్తావన ఇదే మొదటిమారు ఆమె చెవులకు తాకటం.

"సువర్చల ఇతన్ని 'సీరియస్'గా తీసుకోవడం లేదు గదా!" అని దమయంతి ఒక్క క్షణంపాటు భయపడింది కూడా. ఎందుకంటే వున్నట్టుండి ఆమె ఒక ప్రశ్న వేసింది. "ఇంతకూ భోజనం రుచికరంగా వుండాలా? పుష్టికరంగా వుండాలా? ఈ రెంటిలోనూ మీ పరిశోధనా ఫలితం ఎటువైపు మొగ్గు చూపింది?" అని అడిగింది.

"ఏ ఒకటీ కాదు. రెండూనూ!" అన్నాడు అశోక్.

"నాకు అర్థం కాలేదు" అంది సువర్చల.

"అర్థం కాదు. మీకు ఎందుకు అర్థం కాదో కూడా నాకు స్పష్టంగా తెలుసు. చెబుతాను వినండి" అన్నాడు అశోక్.

దమయంతికి కూడా అతనేం చెబుతాడోనని వినాలోనన్న ఆసక్తి కలిగింది.

"మనసు వుంది చూశారా! అది ఎప్పుడూ ద్వంద్వాలలో ఒక పక్షాన్నే పట్టుకు పాకులాడుతుంది. మంచి–చెడ్డ, కారం–పులుపు, వేడి–చలి...ఇలా ద్వంద్వాలు ఎన్నయినా వున్నాయి ప్రపంచంలో.." అశోక్ ఆగిపోయాడు.

అతను మళ్ళీ వాక్యం ప్రారంభించడానికి ఓ నిమిషం విరామం కావలసి వచ్చింది.

"మనిషి చేయవలసిన ప్రయత్నం ఏమిటంటే ఈ ద్వంద్వాలకు అతీతంగా ప్రవర్తించడం నేర్చుకోవాలి".

"ఎలా సాధ్యమవుతుంది? మనం వున్నదే ఎప్పుడూ డోలాయమానమైన స్థితిలో కదా?" అంది సువర్చల

అతనికి ఏదో 'పాయింట్' అందిస్తే తప్ప చురుగ్గా ముందుకు వెళ్ళడని.

## మనీషా

### సోదరప్రేమ

ప్రస్తుత సమాజంలో ఎవరి కడుపు విషయం వారే చూసుకొంటుండగా మనీషాకోయిరాలా మాత్రం తన తమ్ముడు సిద్ధార్థని హీరోగా ప్రమోట్ చేయడం కోసం చాలా శ్రద్ధ తీసుకొంటుంది. మున్నారిజ్వీ అనే దర్శకున్ని పట్టుకుని తనే డబ్బుపెట్టి 'ఆషిఖ్ హైతో దిల్‌బర్ కో పెహచాన్' అనే సినిమా తీస్తోంది.



## ఖిలాడి అక్షయ్‌కుమార్

సినిమాలకి పేర్లు పెట్టడంలో మన వాళ్ళకున్నంత సెంటిమెంట్ ప్రపంచంలో ఎవరికీ ఉండదు. తెలుగులో 'మొగుడు' సిరీస్‌లాగా హిందీలో అక్షయ్‌కుమార్‌తో ఖిలాడి సిరీస్ తీస్తున్నారు. ప్రస్తుతం కెనడాలో షూటింగ్ జరుపుకుంటున్న అక్షయ్ తాజా చిత్రం పేరు 'ఇంటర్నేషనల్ ఖిలాడి' అట. అయితే దీన్నే 'కౌన్ కైసా ఖిలాడి' అని కూడా మార్చవచ్చునంటున్నారు.



## బాబీ డియోల్
## ఎదురు చూపులు

చేసిన సినిమాలన్నీ చీదేస్తున్న బాబీడియోల్ ఇటీవల విడుదలైన 'కరీబ్' మీద ఎన్నో ఆశలు పెట్టుకుంటే దాన్ని కూడా జనం ఛీ కొట్టారు. దాంతో హెయిర్ స్టయిల్, హీరో యిన్‌ని మార్చి 'సోల్జర్' సినిమా చేస్తున్నాడు. కనీసం ఈ సినిమాలో తనని కాకపోయినా చక్కటి సొగసు సోయగాల్ని తడిసిన బట్టల్లో చూపిస్తున్న ప్రీతి జింతానిని చూడడానికైనా జనం వస్తారని ఎదురు చూస్తున్నాడు.

"ఈ ద్వంద్వాలపైన ఏకస్థితి వుంది. ఆ స్థితిలో ఈ రెండు రూపాలు సమరసంగా, అవిరళంగా కలసిపోతాయి. అదీ జీవిత సూత్రం. ఆ స్థితిని పట్టుకోవడానికి ప్రయత్నం చేయాలి ప్రతిమనిషీ అప్పుడే జీవితం సారవంతంగా, రస స్ఫూర్తితో విరాజిల్లుతుంది".

అతను కావ్యభాష మాట్లాడుతున్నట్టు అనిపించింది సువర్చలకు. అయినా ఇదేదో అర్థం చేసుకోవలసిందే.

అశోక్ మళ్ళీ మొదటికి వచ్చి 'అందుచేత నేను అనేది ఏమిటంటే భోజనంలో రుచి, పుష్టి విడదీయడానికి వీలులేనంతగా కలసిపోవాలి. పుష్టికరమైన ఆహారం ఇస్తున్నాం అని 'ఇన్‌సిపిడ్' వస్తువులు వడ్డించకూడదు. అలాగే రుచికరమైన భోజనం ఇస్తున్నాం అని చెప్పి నిస్సారమైన వస్తువులు వడ్డించకూడదు. అన్నింటినీ సమ్మిళితం చేయడం లోనే, ఒకటిగా చేసి చూడడం లోనే 'పచన కళ' యావత్తూ ఇమిడి వుంది" అన్నాడు.

ఈ విషయాన్ని కేవలం భోజనానికే పరిమితం చేయనక్కరలేదు. జీవితంలో ఏ సందర్భానికైనా అన్వయించే సూత్రం ఇది" అనిపించింది సువర్చలకు.

"నీ ఇంటికి భోజనానికి వచ్చానంటే కేవలం తినడానికే కాదుగదా! మనిషి మనసుతీరా మాట్లాడుకోవడం కోసమే భోజనంబల్ల దగ్గరకు స్నేహితులను ఆహ్వానిస్తాడు. ఈ అలవాటు, ఈ ధర్మ సూక్ష్మం మనకు మేనేజిమెంటు ప్రిన్సిపుల్స్‌లో చెప్పిన విషయం గదా.." అంది దమయంతితో. "మీరు పుస్తకాలు వ్రాస్తానంటే అవి ప్రచురించే మనిషిని చూసిపెడతాను నేను" అంది అశోక్‌తో.

"ప్రతి మనిషికీ తెలియవలసినవీ, పుస్తకాలు వ్రాస్తే పేలవం అయిపోయేవీ- అనేక వస్తువులు వున్నాయి. అందుకనే తటపటాయిస్తున్నాను" అన్నాడు అశోక్.

"మీ ఇష్టం' అని మాత్రం అంది దమయంతి. భర్త సోమరితనం గురించి ఎక్కడ విడివడిపోతాడోనని భయపడుతున్నట్టుగా.

సువర్చల ఇంకేమీ పొడిగించలేదు.

సువర్చల ఇంటికి వెళ్ళిపోయే సమయం ఆసన్నమయింది. అప్పుడు మళ్ళీ బెడ్‌రూం లోనుంచి ఇవతలకు వచ్చాడు అశోక్. "నేను రావడం మీ ఆలోచనలకు అంతరాయం కలిగించిందేమో నాకు తెలీదు. కొన్ని కొత్త ఆలోచనా మార్గాలు దొరికాయి నాకు అంది సువర్చల అతనితో.

"ఆ సంగతి దమయంతితో కూడా "డిస్కస్" చేయండి రేపు" అన్నాడు అశోక్.

** ** ** ** **

మరువాడు రెస్టారెంట్‌లో కలసి భోజనం చేస్తున్నప్పుడు సువర్చల మళ్ళీ అడిగింది. "మీ వారికి స్థిరమైన ఉద్యోగం లేకపోవడం నీకెప్పుడూ ఇబ్బంది అనిపించలేదా?"

"అశోక్కా? అతను ఉద్యోగం చేస్తానంటేనే నాకు ఇబ్బంది. అతను నన్నేం "డిక్టేట్" చేయడు. అందుకనే ఎలాంటి ఇబ్బందీ లేకుండా కాలక్షేపం చేయగలుగుతున్నాం".

"నీ దృష్టి మంచి కూడా ఆలోచించాను దమయంతీ! అయినా బొత్తిగా 'డ్రోన్' అయిన మనిషితో కాపురం చేయడానికి ఎంతో ధైర్యం, సాహసం కావాలి" అంది సువర్చల.

"నేనెప్పుడూ ఈ విషయాలను గురించి ఆలోచించి తల పాడుచేసుకోను. అందుకనే ఇలా నిదానంగా వుండగలుగుతున్నాననుకుంటాను. అయినా చూడు. వృత్తి, ఉద్యోగం పేరుతో నెలకు ఇరవై రోజులు దేశాలు పట్టుకు తిరిగే భర్త ఒకవైపు. ఎప్పుడూ కళ్ళ ఎదురుగా కనిపిస్తూ తన ఉనికిని ఏమాత్రం 'ఇంప్రెస్' చేయడానికి ప్రయత్నించని భర్త మరోవైపు. వీళ్ళిద్దర్నీ త్రాసులో వేసి చూడు. నీ మనసు ఎటు మొగ్గుతుందో నాకైతే తెలియదు గాని నేను రెండో పక్షం మటుకే మంచిదంటాను".

"కాని అశోక్ చెప్పినట్టుగా ఆ రెండు పక్షాలు కాకుండా మధ్యే మార్గం మరో అగ్రాసనంలో వుంది కదూ!"

"నేమో నాకు తెలీదు. ఆ అగ్రాసనాన్నే మనం ఏదో పక్షానికి చేర్చి నిదానస్తులతో తలమునకలు అవుతున్నామేమో అనిపిస్తుంది నాకయితే. సరే. ఆ విషయం అలా వుంచు. ఇంతకూ మీరు ఫ్లాట్ కొనడం ఏమయింది?" దమయంతి విషయం మార్చాలని ప్రయత్నించింది.

"నీకు చెప్పడం మరిచాను. మావారు ఏమన్నారో తెలుసా? ఫ్లాట్ కొనడం మంచిదా? లేక ప్లాట్ కొని ఇల్లు కట్టుకోవడం మంచిదా? అనే విషయం అశోక్ గారితో ప్రస్తావిస్తే బాగుంటుందన్నారు. ఈ రెంటినీ అతను ఎలా 'ఇంటిగ్రేట్" చేస్తాడో చూడాలి తప్పకుండా... అని పట్టుమీద వున్నారు..." అంది. సువర్చల.

"అప్పుడే ఈ విషయం డైనింగ్ టేబుల్ ముందు ప్రస్తావనకు వచ్చిందన్నమాట!" అంది దమయంతి నవ్వుతూ.

"ఉహూ! అర్థరాత్రి వచ్చారు ఆయన. అయినా ఆరు గంటలకే నిద్ర లేచి ఏడున్నరకల్లా బ్రేక్‌ఫాస్ట్ కోసం కూర్చున్నారు. అప్పుడు చెప్పాను మీ ఇంట్లో నిన్న జరిపిన కాలక్షేపం- కబుర్లు. ఈమారు ఎలాగయినా సరే! దమయంతి-అశోక్ మన ఇంటికి భోజనానికి కలసి వచ్చేటట్టుగా చూడు, అది నీ 'రెస్పాన్సిబిలిటీ' అన్నారాయన. మరి ఆ బాధ్యతను నువ్వు ఎలా పంచుకుంటావో, నీ దయ. మాకు 'ఇల్లు' ఏర్పడడం ఇప్పుడంతా నీ అనుగ్రహం మీదనే ఆధారపడి వుంది" అంది సువర్చల.

ఆమె వేళాకోళంగా అంటుందో, చాలా సీరియస్‌గానే మాట్లాడుతుందో దమయంతికైతే తెలియలేదు. కాకపోతే దీన్ని రెండు రకాలుగానూ తీసుకోవచ్చునన్న సంగతి ఇప్పుడిప్పుడే కొత్తగా తెలిసి వస్తోంది.

"ఏమంటావు? అశోక్‌ను తీసుకుని పైవారం మా ఇంటికి తప్పకుండా భోజనానికి రావాలి!" అంది సువర్చల దమయంతిని మళ్ళీ హెచ్చరిస్తున్నట్టుగా.

"అలా కాదు. మనం నలుగురం ఏదో రెస్టారెంట్లో యధాలాపంగా కలుసుకున్నట్టు తటస్థిస్తే నీ సమస్యకు, అనుమానాలకు పరిష్కారాలు త్వరగా దొరుకుతాయేమో అనిపిస్తోంది నాకు" అంది దమయంతి.

మనం వెదుకుతున్నది మధ్యేమార్గమేగా! "ది ఎలెవన్ కాజెస్ ఫర్ ది డిజనరేషన్ ఆఫ్ ఇండియా" ను గురించి తలబద్దలు కొట్టుకోవడం లేదుగా! అలాగే! ఏదన్నా మంచి రెస్టారెంట్‌లోనే కలుసుకుందాంలే! అందుకు తగిన వ్యూహం మటుకు చిక్కగా పన్ను. "లెటజ్ విష్ అవర్ సెల్వ్స్ ఆల్ ది బెస్ట్" అంది సువర్చల గడియారం చూసుకుంటూ— బల్ల ముందు నుంచి పైకి లేస్తూ.

దమయంతి అనుసరించింది.